

[illegible] నాలతో తెలుగు రంగుల రిబ్బన్లతో పెళ్ళి పందిరి కళకళలాడుతోంది. పురోహితుని హెచ్చరికతో ఒక్కసారిగా బాజాలు మారు మ్రోగాయి. 'సీతారాముల కళ్యాణము చూతమురారండి' బాండ్ మేళం వాళ్ళు చక్కగా వాయిస్తున్నారు. పది మంది పెద్దల ఆశీర్వాదం అయ్యాక మంగళ సూత్రాన్ని శ్యామల మెడలో బంధించాడు శ్రీధర్. ఒక్క మంగళసూత్రం కడితే కోటి మంగళసూత్రాలు సంతోషిస్తాయిట!

తల్లిని మించిన అందం శ్యామలది. కోల మొహం. విశాలమైన కళ్ళు, కోపదేరిన ముక్కు, నవ్వితే సొట్టలు పడే బుగ్గలు చాలా అందంగా వుంటుంది. సిగ్గుతో బరువెక్కిన కళ్ళు, కందిన బుగ్గలు, కళ్యాణపు బొట్టు, బుగ్గన చుక్క మరింత అందాన్నిచ్చాయి. [illegible] పోతున్నారు. [illegible] బొమ్మలాగుంది. శ్రీమంతి శ్యామలని చూస్తూ మైమరచి పోతూ అనుకున్నాడు వరుడు శ్రీధర్.

బరువుగా నిట్టూర్చింది వైదేహి. తన [illegible] ధ్యత నెరవేరింది. ఈ శుభ సమయంలో రాము నువ్వు బ్రతికి వుంటే...ఆ ఒక్క [illegible] లోటు శ్యామలకి...మన [illegible] గుర్తుగా నేను చేసిన ఈ [illegible] నువ్వు [illegible] చూసేవాడివో... కళ్ళ నిండా నీళ్ళు నిండు కున్నాయి. ఎవరైనా చూస్తే? ఈ శుభ సమయంలో కన్నీళ్ళు... ఒక్క [illegible] చుట్టూ చూస్తూ కళ్ళు తుడుచుకుంది. ఏదో దిగులుగా మూగబోయిన... రాము కళ్ళ ముందు కదిలింది. గతం కళ్ళముందు [illegible] కోస్తూంటే గతంలోకి జారి పోయింది వైదేహి.

కళ్ళనిండా ఉత్తరాన్ని చదువుతున్నా రాము కళ్ళముందు కదిలింది. కళ్ళు తుడుచుకుని ఉత్తరాన్ని మరోసారి చదివింది వైదేహి.

ఏ ఉత్తరాలు అందుతూనే వున్నాయి కానీ జవాబు రాయాలనిపించలేదు. అయినా ఏం రాయను? జీవితాన్ని అందంగా, సుఖ రంగా ఊహించుకుని తియ్యని కలలు కంటున్న నా కన్నె జీవితంలో ఏనాడైతే రాజా అడుగు పెట్టాడో, ఆనాడే నా బ్రతుకు ముక్కలైంది. తొలి నాళ్ళలోనే అతనికి నా [illegible] అసహ్యం వేసిందని ఏతో

అన్నావు. గుర్తుందా? మూడు ముళ్ళు వేసినందుకు భర్తగా గౌరవించాను. ఆ తర్వాత నా సర్వస్వం అర్పించాను. స్త్రీకి భర్తే సర్వస్వం. నేనే మారాను. అందరి ప్రోత్సాహంతో నాలో ఆశలు చిగురించాయి. రాజాని అపార్థం చేసుకున్నాను. అనుకున్నాను. తొలిరాత్రి నా ఆశలు, జీవితం కట్టి నేను కోరుకున్న కోరికలు అన్నీ పేక మేడల్లా కూల్చేసారు. నేను పురుషుడిని. మగ మహారాజుని. నువ్వు ఆడదానివి. నా భార్యవి నాకు నీతులు చెప్పడానికి కాదు నిన్ను పెళ్ళి చేసుకుంది. నా దారి నాది. నీ దారి నీది. చెప్పు క్రింద తేలులా పడి వుండు. భరించరాని వాసన. నీరు కారి పోయాను. భగవాన్ నాకు లభించింది ఏమిటి? కాళ్ళు పట్టుకుని ఏడ్చాను ఛీ— విదిలించి కొట్టారు. ఆ రోజు నాకు గుర్తుగా మిగిలింది ఏమిటో తెలుసా? నా కళ్ళల్లో నీరు తిరిగేట్టు కొట్టి నోటికి రాని తిట్లు తిట్టి, విరగబడి హాయిగా నవ్విన నవ్వు. ఎంత కోపిష్టివారైనా నాన్నచేత దెబ్బలు తినలేదు నేను. దుర దృష్ట వంతులలో కొందరికి గడచిన మధుర స్మృతులని తలుచుకుని ఆ క్షణాలలో నైనా తృప్తిగా సంతోషపడే అవకాశాన్ని ఇస్తాడు భగవంతుడు. అంతకన్నా నిర్భాగ్య రాలిని నేను. పుట్టినప్పుడే తల్లిని మింగా నని నాన్నగారికి కోపం. సరే సవతి తల్లి ఆదరణ నీకు తెలియంది కాదు. ఇంక నేను ఎవరి ప్రేమ ఆశించను? ఏ మధురస్మృతి నాకు మిగిలింది? ఎన్ని రాస్తే నా ఉత్తరం పూర్తవుతుంది? చెప్పు కొని గుండెల్లో బరువుని దింపుకునేందుకు మనిషివి నువ్వు. అదే చాలు. నీ భర్తకి నా నమస్కారములందజేయి. వెంటనే ఉత్తరం రాయి. నా గొడవలు రాసి నిన్ను బాధ పెడుతున్నానేమో. ఏం జరిగినా నీకు రాయా లనిపిస్తుంది. మరి వుంటాను.

నీ

'రామం'

'రామం'...గుండెలు ఎవరో పిండుతున్న బాధ మనస్సు చీకాకుతో నిండిపోయింది. రాజా కళ్ళముందు కదిలాడు. 'ఏదుకో అతన్ని చూస్తుంటే నాకు అసహ్యం వేస్తోంది. వెలిగా చూస్తున్నాడు. నాకు ఈ పెళ్ళి ఇష్టంలేదు' కళ్ళు తుడుచు కుంటూ తండ్రి రాసింది.

'మూడు రామం అంతా నీ భ్రమ. రాజాకి ఏం తక్కువని? చదువూ అందం అన్నీ వున్నాయి. అతకంటే మంచి సంబం ధము తీసుకురారు మీ నాన్న. మీ పిన్నికి కోపంవస్తే ఏ రెండో పెళ్ళివాడికో ఇవ్వ డానికి వెనుకాడదు. నా మాట విని నచ్చకో రామాన్ని నచ్చించింది తనే. బాధగా కళ్ళు మూసుకుంది. గొంతులో బాధ వుండలు చుట్టుకపోతోంది టేబిల్‌మీద తల ఆన్చి విశ్శబ్దంగా ఏడుస్తూ వుండిపోయింది వైదేహి.

'మూడు వైదేహి! చిన్నపిల్లలా అలా కంటనీరు పెడితే ప్రయోజనం ఏంవుంది? లేచి మొహం కడుక్కోరా. మంచి పిక్చర్ వుంది. వెడదాం రా!' తలమీద చెయ్యివేసి మరోచేత్తో కళ్ళనీళ్ళు తుడుస్తూ నోదా ర్పుగా అన్నాడు శేఖర్

'క్షమించండి. నా మనస్సు బాగోలేదు. ఇవాళ్టికి నన్ను వదిలేయండి.'

రామం అంటే నీకు యెంత ఇదో నాకు తెలుసు. మీ స్నేహాన్ని తలుచు కుంటే నాకే ఈర్ష్యగా వుంటుంది. కానీ ఒక్కమాట విను. రాజాకి గర్వం హెచ్చు. సకల గుణాభిరాముడు. మనం బాధపడి చేసేదేంలేదు. రాజాలో ఎప్పటికైనా మార్పు రావాలి దానికోసం ఎదురు చూడాలి మనం. అంతే. ఎవరి అదృష్టా నికి ఎవరు కర్తలు? ఎవరి బ్రతుకులు వాళ్ళవి. అంతే. అందం, గుణం అన్నీ వుండి ఆ రాక్షసుడి చేతిలో కీలుబొమ్మ అయింది. లే నా మాట విని వెడదాం రా.

అయిష్టంగానే లేచింది. ఎర్రటి వెంకటగిరి జరీచీర. అదేరంగు జాకెట్టు. తలనిండా కనకాంబరాలు మెడలో ఎర్ర రాళ్ళ నెక్లెస్. చెవులకి ఎర్ర రాళ్ళ జూకాలు తెల్లగా అందంగా వున్న వైదేహికి ఆ అలం కరణ మరింత అందాన్నిచ్చింది. అద్దంలో ప్రతిబింబాన్ని చూసుకుని తృప్తిగా నవ్వు కుంది.

'కళ్ళు చెదిరే ఈ అందాలరాశి అందాన్ని చూస్తూ ఎవరు మనసు మరల్చుకోలేరు ఎవరూ. ఇప్పుడే ఉదయిస్తున్న రక్తారుణ బింబంలా వున్నావు. నీ అందాన్ని చూస్తే నాకే మతి పోతోంది. దిష్టి తగులుతుం దేమో,' చిలిపిగా నవ్వుతూ అన్నాడు.

'చాలండి. చాలు—చాలు మీ పొగడ్తలు వినికిరావు. మీ పొగడ్తలకి నేను పొంగి పోను' చిన్నగా నవ్వింది.

ఆ నవ్వు...ఆ నవ్వులో ఎంత వశీకరణ శక్తివుందో. ఆ చిరునవ్వుతో ఏదైనా జయించగలదేమో. దానికి ముగ్ధుడయ్యా డుతను. 'పెళ్ళిచేసుకుంటే వైదేహినే చేసు కుంటాను మీకు కావలసింది డబ్బు—నా సుఖం అక్కరలేనిపక్షంలో మీ ఇష్టం ఏ పిల్లనైనా కట్టబెట్టండి' మారుమాట చెప్పలేక ఇష్టంలేకపోయినా పెళ్ళికి ఒప్పు కున్నారు. వైదేహి తన భార్య అయింది. ఆ అందాలరాశి తన భార్య. ఎంతో గర్వంతో పొంగిపోయాడు. తన ప్రేమలో ముంచెత్తి ఆమె తన సర్వస్వం తనకి అర్పించి తన జీవితాన్ని స్వర్గతుల్యం చేస్తున్న వైదేహి అంటే ప్రాణం తనకి. అందంగావున్న ఆ కళ్ళల్లో కన్నీరు చోటుచేసుకుంటే విలవిల లాడిపోతాడు తను. వైదేహి ఎప్పుడూ నవ్వుతూవుంటుంది. దానికి తనూ బాధ్యుడే. రామం అందంగా వుంటుంది. ఆ కళ్ళల్లో చెప్పలేని ఆకర్షణ. కానీ ఆ శక్తిని కూడా కోల్పోతున్నాయి ఆ కళ్ళు. నిరంతరం వర్షి స్తున్నా ఆ కన్నీరు తుడిచే నాథుడు లేడు. ఆలోచిస్తున్నాడు శేఖర్.

'సుగుణా, రామం నేనూ ఒక్కక్షణం వదిలివుండే వాళ్ళంకాదు. రామం జీవితం ఇలా అయింది. సుగుణ మధ్యతరగతి కుటుం బానికి చెందింది. ఇప్పుడూ పంట ఇల్లూ సంసారం. దానితోటే సరిపోయింది. దానికి ఏ సమస్యాలేదు. మిగిలింది నేను. నేను నిజంగా చాలా అదృష్టవంతురాలిని. మళ్ళీ పూలు పూజచేసాను. జన్మజన్మలకి మీరే నా భర్త' శేఖర్ పాదాలమీద వాలిపోతూ అంది.

ఆ కళ్ళలో కోటి మెర్క్యురీ లైట్ల కాంతి. చలించిపోయాడు క్షణం. హృదయం ఉప్పొంగిపోయింది.

'లే వైదేహీ— రవయిత్రివి. అందం చదువూ అన్నీవున్న నీలాంటి భార్య దొర కడం నా పూర్వజన్మ సుకృతం ...' రెండు చేతులతోనూ బంధించి ప్రేమగా తల నిమ రుతూ అన్నాడు.

'చాలు నాకీ అదృష్టం చాలు. క్షణం ఇలా గే వుండిపోనీ భగవా న్నునప్పుల్లోనే ప్రార్థించింది.

కాలచక్రంలో రోజులు, నెలలు సంవత్సరాలు దొర్లిపోయాయి. రామం ఉత్తరాల్లో మార్పులేదు. నెలకో ఉత్తరం మాత్రమే వస్తోంది. ఆ రోజు మాత్రం మనస్సు దిగులుతో ఎలాగో అయిపోతుంది. మర్నాటినుండి మామూలే రామం సంసారం సాగుతుంది. అందం చదువూ అన్నీ వున్న రాజాలో ఏ నాటికైనా మార్పు వస్తుంది. ఆ ధైర్యం తనకి వుంది. ఆరోజు ఉత్తరం వచ్చింది.

'వైదేహి',

బాబుకి అప్పుడే నాలుగు సంవత్సరాలు నిండాయి. ఇన్నాళ్ళు నీకావిషయం రాయనందుకు క్షమించు. మొదటిది పోయింది. ఆ భయంతో నేను ఎవ్వరికీ రాయలేదు. బాబు పుట్టాక ఆయన మారారు. కన్నకొడుకు రక్తంలో రక్తం పంచుకు పుట్టిన బిడ్డని ఆదరించి, లాలించి, ఆ ప్రేమలోపడి ఆయన అలవాటని మాని. ఒక్కసారైనా నా మాట వింటారనే నా ఆశ తల క్రిందులైంది. మూడేళ్ళ బాబు తల్లి కళ్ళలో కన్నీళ్ళు చూడలేక విలవిలలాడిపోతాడు. తల్లి బాధపడ్తుంటే ఆ పసి హృదయం బాధతో కొట్టుకుపోతుంది. నాన్నకొట్టార్రా! నాన్న మంచివారు కాదమ్మా. నాన్నని జేజికొడతాడు. నువ్వు ఏడవకమ్మా తన చిన్నిచేతులతో నా కన్నీరు తుడుస్తాడు. నన్ను ఓదారుస్తాడు. వాడికి అమ్మ అంటే ప్రాణం. ఒక్క నిమిషం నేను కనపడకపోతే తల్లడిల్లిపోతాడు. ఇలా రాయడానికి నాకెంత సంతోషంగావుందో తెలుసా వైదేహీ. ఇన్నాళ్ళకికాదు ఇన్ని ఏళ్ళకి నన్ను ప్రేమించే పసివాడు, కోసం అలమటించే బిడ్డడు. చాలు నాకు ఈ తృప్తి చాలు. జీవితంలో లభించిన ఈ ఒక్క అదృష్టం చాలు. భగవంతుడు కు ఇచ్చిన వరం వాడువున్నాడు వైదేహీ. 'అమ్మా నువ్వు అన్నం తినకపోతే నేనూ అన్నం తినను' అని అలిగి కూర్చుంటాడు. అప్పుడు వాడి కళ్ళల్లోని ఆ ప్రేమని చూస్తే అర్థం అవుతుంది వాడి ప్రేమ. ఇన్నాళ్ళు నేను జీవచ్ఛవంలా బ్రతికాను. ఇప్పుడు వాడికోసం చిన్నారి బాబుకోసం బ్రతకాలి బతుకూ ఆశలు కోరికలు అన్నీ వాడే. ఒక్కసారి నా బాబుని చూద్దువు చూపుకువి రా. ఇంకేం రాయను

# విధి నిర్ణయం

మరి వుంటా.

నీ

'రామం'

చెమ్మగిలిన కళ్ళని తుడుచుకుంటూ బరువుగా నిట్టూర్చింది. ఒక్కసారి వెళ్ళాలి. రామాన్ని చూడాలి. పంపించడానికి వప్పుకోరు 'చిన్నపిల్లడిలా కొంగు పట్టుకు తిరుగుతాడు మీ ఆయన. నిక్కడికి పంపించడు. మాపోరు పడలేక పంపించినా వారం తిరగకుండానే ఉత్తరం. రాకపోతే టెలిగ్రాం — అదీ లేకపోతే తనే రావడం అబ్బ! వింత అదృష్టవంతురాలివే! అక్కాచెల్లెలూ అన్నయ్యలు వెక్కిరించేవారు. ఇప్పుడు వప్పుకుంటారా? ఎలాగైనా వప్పించి వెళ్ళితీరాలి. పట్టుదలగా అనుకుంది.

నువ్వు అంతగా కాదూ కూడదు నేను వెళ్ళాలి అని పట్టుబట్టావు కాబట్టి ఇష్టం లేకపోయినా పంపిస్తున్నాను జాగ్రత్త. రాజా మంచివాడుకాదు. రెండోది వారం తిరక్కుండా నువ్వు బయల్దేరి రావాలి. లేకపోతే సంగతి నీకు తెలుసుగా— నొక్కినొక్కి చెప్పి మరీ పంపిస్తున్న భర్త మాటలకి తల వూపింది వైదేహి.

వైదేహి.. గట్టిగా కౌగిలించుకుంది రామం ఆ కళ్ళల్లో చెప్పలేని సందేశాలు పట్టరాని సంతోషం.

## డాగరల్స్

మ్యూజిక్ కూ మేజిక్‌కూ భేదం
బోలెడంత వుంది నేస్తం!
మ్యూజిక్ గాయకుని విన్యాసం
మేజిక్ నాయకుని ఉపన్యాసం.

కడు ప్రమాదస్థితిలో వున్నానంటూ
ఒక రోగి
కబురు చేశాడు నాటకాలరాయుడైన
డాక్టరు గారికి.
ఆరాత్రి 'సతీ సావిత్రి'లో యముడుగా
నటిస్తున్న డాక్టరు అది విని
ఆవశంగా రోగిని చూడ్డానికొచ్చారు,
వేషం అలాగే వుంచేసుకుని.

—పణతుల రామచంద్రయ్య.

తెలగా సన్నగా పాలిపోయి వుంది. కళ్ళ క్రింద నల్లటి చారలు, లోతుకపోయిన కళ్ళు ముడతలుపడిన నుదురు. నెరిసిన జుట్టూ అందానికి మారుపేరు రామం. రామం నువ్వేనా? వైదేహి కళ్ళలో నీరు తిరుగుతుంటే గద్గదికంగా అంది

'బాబూ లేవరా అత్త వచ్చిందిరా' పసివాడిని లేపి కూర్చోబెట్టింది. ఒకటే హడావుడి మొదటినుండీ అంతే ముందూ వెనకా చూసేదికాదు. ఇల్లు చిన్నదే అయినా అందంగావుంది. ఎక్కడ సామాను అక్కడ సర్ది నీటుగా పొందికగా వుంచింది.

'రామం నీ స్నేహితురాలిని పరిచయం చెయ్యలేదేం!' అనవసరంగా వెకిలిగా నవ్వుతున్న రాజాని చూసి నిర్ఘాంతపోయింది. ఏనాడుగా రామంతోని ముచ్చటకీపిల్లి యెరగరు అసలు ప్రేమ అనేది ఆ మనిషిలో వుందా అనిపిస్తుంది. ఒకనాటి రామం రాసిన ఉత్తరం కళ్ళముందు కదిలింది.

ఉన్నవారంలోనూ రాజా వెకిలి చేష్టలు, అతిగా వాగడం అతిచొరవా, రాసుకు తిరగడం. రాజా అంటే ఒకప్పటి గౌరవం పోయి ఆ స్థానంలో అసహ్యం పేరుకుంది. ప్రతి మగవాళ్ళూ ఇలా వుంటే లోకంలో స్త్రీలంతా ఏమైపోయేవారో నిట్టూర్చింది బాధగా వైదేహి.

పురుషుల మనస్సులు క్షణం చిత్తం చంచలం. భార్య అందంగా అలంకరించుకుని భర్త రాకకోసం ఎదురు చూడడం తప్పా? శీలం పురుషులకీ స్త్రీలకీ వెలలేని సంపద. ఒక్క స్త్రీకే ప్రత్యేకించి శీలం కావాలనుకోవడం అవివేకం. 'భోగం దానిలా వీధిలో నిల్చోకపోతేనేం. లోపలికి రానూ వెళ్ళిపోవాలి కొడాను ..'ఆయనది నోరేనా దానికి హద్దులేదు. అందానికి అందం చదువూ అన్నీవున్న రాజాతో సంస్కారం లేదు. ఆ హృదయంలో కల్మషం పేరుకుపోయిందా. రాజాది అంత సంకుచిత స్వభావమా అని నువ్వు అడిగితే జవాబు చెప్పలేను? భార్య పవిత్రంగా ఉండాలనుకునే మగవాళ్ళు వాళ్ళు మాత్రం ఎందుకు పవిత్రంగా వుండరో నాకు అర్థం కాదు. ఆడదాన్ని చూస్తే చాలు ఎంత కురూపి అయినాసరే ఆయనకి ఒళ్ళు తెలియదు. తెగనాకుతూ సందు దొరుకుతుందా అని చూస్తారు. పసిమనిషితో సరసాలు. వాకిలి

దానితో వేళాకోళం: ఆయనకి అడ్డు లేదు. భార్యగా ఏ స్త్రీ భరిస్తుందంటావు? రాజాలో ఒక్క మంచిగుణం నాకు ఒక్కటిలేదు త్రాగుడు, పేకాట మొదలైనవి ఒక్క దొంగతనం తప్ప అన్ని వ్యసనాలూ వున్నాయి. ఏమని వ్రాయను. ఏ భార్యా భర్తలా వీధిన పెట్టుకోదు కానీ నా క్షోభ ఎవరితో చెప్పుకోను. ఒక్కటి నిజం. నా అనుభవం మీద చెప్తున్నాను. ప్రేమ పక్కనే ద్వేషం వుంది. నా భర్తని నేను మొదట్లో ప్రేమించలేదు. అది తెలిసీ తెలియని వయస్సు. ఎదిగీ ఎదగని మనస్సు. నన్ను నేను తెలుసుకున్నాక, లోకాన్ని చూశాక నా భర్తని గౌరవించడం ప్రేమించడం మొదలుపెట్టేను. నా సర్వస్వం అర్పించాను. ప్రేమించాను. ఆరాధించాను. ఒకప్పుడు. కానీ ఇప్పుడు...ఇప్పుడు ఆయనంటె నాకు అసహ్యం. చిత్రంగా వుంది కదూ. ఏ భార్యా భర్తని ద్వేషించదు. నాలా అసహ్యించుకోదు. కాని నా మనసు విరిగి ముక్కలైంది వైదేహి. ఆయన ప్రవర్తనలతో నా దేహం, మనస్సు చితికిపోయాయి. ఎంతగా ప్రేమిస్తుందో స్త్రీ, అంతగానూ ద్వేషిస్తుందిట. నా పట్ల అది నిజం అయింది.' కళ్ళనీళ్ళు కారుస్తోంది రామం.

తన భర్త నిజాయితీ మీద నమ్మకంలేక, పరాయి స్త్రీల వెంట అతను పడకుండా, పరాయి స్త్రీలతో హాస్యాలుచేసే భర్తని

# విధి నిర్ణయం

కథ

అనుక్షణం గమనిస్తూ, భర్త ప్రవర్తనకి లోలోపలే బాధపడుతూ, తన కంటిని దాటకుండా భర్తని తో కంట గమనించే స్త్రీలు...ఛ... రామంలాంటి స్త్రీలు ఇంకా యెంతమందో దేశం మీద ... పగవాళ్ళకే వద్దు అలాంటి దురవస్థలు. పదిమందితో కాదు వందమంది ఆడాళ్ళతో తిరిగి తన భర్త సౌశీల్యం, తన భర్త నిజాయితీ మీద ఆ భార్యకి నమ్మకం, ధైర్యం వుండాలి. తన భర్త హృదయసామ్రాజ్యానికి తనే మహారాణి! తన భర్త యెప్పుడూ తన కనుసన్నలలో మెలగాలి. ప్రతీ స్త్రీ కోరుకునే కోరిక అది. కాని అది తీరేది కొందరికే, అదృష్టవంతులు వాళ్ళు. జీవితం వడ్డించిన విస్తరిలాంటిదిట. ఏంచిటో విరక్తిగా నవ్వుకుంటూ అనుకుంది వైదేహి.


'వైదేహీ! నాకు నువ్వూ, బాబు తప్ప వేరే ఆప్తులు లేరు. ఉత్తరం మాత్రం వ్రాయి. నన్ను మర్చిపోకు.' కళ్ళనీళ్ళతో సాగనంపుతూ అంది రామం.

కాలగర్భంలో పదిహేను సంవత్సరాలు కలిసిపోయాయి. రెండు మూడు సంవత్సరాలవరకూ రామం ఉత్తరాలు రాసింది. బాబు పుట్టాడు. శ్రీధర్ అని పేరు పెట్టాం. ఒక్కసారి వీలు చూసుకుని రా అని రాసినదానికి జవాబు మూడు నెలల తర్వాత వచ్చింది. ఇప్పట్లో రాలేనని. చాలా సంతోషించానని మాత్రం రాసింది: అంతే అదే ఆఖరి ఉత్తరం. ఆ తర్వాత పాప బారసాలకి రమ్మని రాసిన ఉత్తరం తిరిగి వచ్చింది. శ్రీధర్‌కి పన్నెండు సంవత్సరాలు. రవికి తొమ్మిది. ఒక్కసారి రామాన్ని చూస్తే. ఎక్కడుందో బాధగా నిట్టూర్చింది వైదేహి.

'పోస్ట్' అన్న కేకకి త్రుళ్ళిపడింది. సామాన్యంగా తనకి యెవరూ ఉత్తరాలు రాయరు రామం తప్ప. నిజంగా అది రామం రాసిందే అయితే యెంత బాగుండును! ఉత్తరం అందుకుంది. రామం రాసిందే. ఆత్రంగా విప్పింది. గుండెనిండా చెప్పలేని సంతోషం.

'వైదేహి,'

ఈ స్నేహితురాలు ఇన్నాళ్ళకి నీకు జ్ఞాపకం వచ్చిందా అని నిష్ఠూరంగా అనుకుంటున్నావా, మన స్నేహాన్ని మర్చిపోయావా? ఈ పన్నెండు సంవత్సరాలు ఉత్తరం అయినా రాయకుండా యెలా వుండగలిగావు? అనే నీ ప్రశ్నలకి సమాధానం చెప్పలేను. మనసూ, మనిషీ అన్నీ బండబారిపోయాయి. మనుష్యులూ మమతలూ ఈ ప్రపంచంలో ఏమీ లేవు. అన్నీ మాయం కల్పించుకున్నవే. గుండె రాయి చేసుకుని ఎవరికి ఎవరూ లేరు. ఎవరూ నాకు లేరు అనుకుని ఇన్నాళ్ళు బతికితే బాగుండేది. జ్ఞానం మొదట్లో లేకపోయింది. జీవితంలో ఏ సుఖం అనుభవించాను? నా తల పండిపోయింది. నుదుటి మీద అనుభవాల గుర్తులు మిగిలిపోయాయి. భర్త సాన్నిధ్యంలో ఎన్ని కష్టాలు అనుభవించినా భర్త నలుగురిలో చితకబాదినా కోసం అయ్యో పాపం అనే సానుభూతి చూపని లోకం అదే భర్త పరిత్యజించిన స్త్రీని ఎన్ని ఆడిపోసుకుంటుందో మాటలు కావు అవి బాకులు. వినలేక చెవులు పగిలిపోయాయి. రాజా చేతికి అందిన డబ్బుతో పరారి అయ్యాడు. నా గుండెలు పగిలిపోలేదు. ఆయన వస్తారనే ఆశతో ఎదురు చూసి విసిగిపోయాను. ఆశ అనేది ఎంత చెడ్డదో చూశావా! ఆ ఆశలేకపోతే నేను బతికేదాన్నా? ఆశ మానవుడికి ప్రాణమిస్తుంది. ఆయన ఇంకా వస్తారు. మారతారు అనే నా పిచ్చి నమ్మకం కాకపోతే! 'నేను తిరిగి వస్తాను రామా! ఇన్నాళ్ళు నిన్ను అష్ట కష్టాలు పెట్టాను. నన్ను క్షమించు.' రెండు



చేతులూ నేర్పుకుని ఏడ్చేశారు. ఎన్నో ప్రమాణాలు చేశారు. నమ్మాను. నవ్వే ఆడదాన్ని ఏడ్చే మగవాణ్ని నమ్మకూడదట. ఇమ్మంచి నక్షత్రాల నుంచి వెళ్ళి పోయాక ఆయనకి కావలసింది రాబట్టుకుని వెళ్ళిపోయారు.

హృదయం బద్దలయ్యేలా ఏడ్చాను. విధి నా జీవితంతో మరీ చిత్రంగా ఆడుకుంటోంది. మరో మలుపు తిరిగింది నా జీవితం. దూరపు బంధువుల వరసకి. పిన అత్తగారుట మా ఇంటికి వచ్చి మూడు నెలలు తిష వేసింది. నా ఖర్మ కాకపోతే ఇవన్నీ ఏమిటి! నాకు నెలతప్పింది. నెల నెలా బహిష్టు అవడం మూడు తొమ్మిదులు మోయడం బాబూ పాప అలాగే పుట్టారు. ఊరందరిదీ ఒకదారిట ఉలిపికట్టెది వేరొక దారిట. అందరితో ఆవిడ ప్రచారం చేసింది. ఏమనో తెలుసా మా కోడలు మంచిది కాదు. ఆ కారణంవల్లనే నా కొడుకు మంచివాడు కాబట్టి విన్నరిలాటి చెప్పకుండా ఒక్కమాట కోడలిని అనకుండా వెళిపోయాడని. తలయెత్తుకోలేక ఆ పని చేసాడు. దానికి నెల తప్పింది. సిగ్గు, యోగ్యా లేకపోతే సరి—అని నోటి వచ్చినట్టు చెప్పింది. పసిపిల్లల మనస్సుతో విలాంటి ముద్రఅయినా అది చెడు అయినా మంచి అయినా చెరగని ముద్రవేస్తుంది. పిల్లాడికి నూరిపోసింది. మీ అమ్మ కులట అందిట. పిల్లాడిని దగ్గరకి తీసి నేర్పించే బుద్ధులు ఇవా? అందర్నీ నమ్మా. అందరిచేతా వంచింపబడ్డాను. లోకానికి చెవులేకాని కళ్ళు లేవు. నా పిల్లాడు ప్రయోజకుడయ్యాడు. రక్తంలో రక్తం పంచుకు పుట్టిన చెల్లెలి నీడ పడనివ్వడు. అన్నట్టు రాయడం మరిచాను. మూడు తొమ్మిదులు మోసి నానా అవస్థలుపడి మృత్యువుతో పోరాడి బ్రతికి బైట పడ్డాను. పాప అచ్చు రాజాని పోలింది. ఎంత అందంగా వుంటుందో తెలుసా. కన్న తల్లి పేరు చెప్తేనే అసహ్యించుకుంటాడు. నా చేతో మంచినీళ్ళు కూడా తాగడు. కులటని తల్లి అని చెప్పే సంస్కారం నాలో లేదు. ఇవి మాటలే అంటావా. ఎక్కడైనా వుందా ఇలా? కన్న తల్లితో మాట్లాడని కొడుకు. వాడు కనీసం అమ్మా అని పిలిచి పదిహేను సంవత్సరాలైంది. నా మొహం చూడడు. అన్నీ భరించాను. కానీ నేను వ్యభిచారిణనే మాట నేను వినలేను. నా శీలాన్ని శంకిస్తే... నేను భరించలేను. ఎవరి కోసం అన్నా వాడికోసం బ్రతికాను. కంటిరెప్పలా పెంచి వాడిమీదే నా ఆశల్ని నిలుపుకున్నాను. ఎవరికోసం బ్రతికానో వాళ్ళే దూరం అయినప్పుడు నేను ఎవరికోసం బ్రతకాలి? నాలాంటి నికృష్టపు బ్రతుకు పగవాళ్ళకి వద్దు... వైదేహీ మాతృభూమి కోసం ప్రాణాలనిస్తేతం అర్పించడానికి సిద్ధపడిన వీరుడు. పెద్ద బిరుదులు సంపాదించిన ఆఫీసర్ ఇప్పుడు. వాడి తల్లిగా నా జన్మ సార్థకమైంది. ఆ గర్వం మిగిలింది నాకు. చెల్లెలిని అనాథాశ్రమంలో చేర్పించమని సలహా ఇచ్చిన ప్రబుద్ధుడు. పాప చదువుకి లోటు లేదు. హాస్టల్లో చేర్పించాను. నీకు కోపం వస్తుందని తెలుసు. స్నేహాన్ని ఇలా ఉపయోగించుకోవడం నాకు ఇష్టం లేదు. ఎన్నో ఉత్తరాలు రాసినా జవాబు రాయలేదు. మొత్తం పరిస్థితి వివరించి ఆట్టే రోజులు బ్రతకనని ఒక్కసారి రా బాబూ అని రాసాను. దానికి జవాబు 'నా తల్లి చిన్నప్పుడే పోయింది. నేను నీ కొడుకని కాదు. అనవసరంగా ఉత్తరాలు రాయవద్దు. ఇదే నా ఆఖరి విధానం.' అని రాశాడు. ఇంక ఏం


# వాటర్‌మన్స్ ఇంక్

ఇప్పుడు సులభంగా
భారతదేశంలో దొరుకుతున్నది.





- వాటర్‌మన్ వారి ప్రత్యేకమైన "హెక్సాఫ్లూయిడ్" సాధారణంగా కలిగే సిరా గడ్డకట్టు సమస్యలను అరికడుతుంది. అది తక్షణ పొరుదలను కలిగిస్తుంది.
- ట్రిపుల్-స్క్రీన్ తయారు పద్ధతి వలన కాంతివంతమైన రంగు కోరణి కల్పిస్తుంది
- వాటర్‌మన్స్ ఇంక్ పాళీని త్రుప్పు పట్టనీయక రక్షిస్తుంది మరియు కొనకు కాగితానికి మధ్య సక్రమమైన సంబంధం ఏర్పరస్తుంది


## వాటర్‌మన్స్ ఇంక్
సిరాలలో అంతర్జాతీయమైన పేరు

Creative Unit-681

ప్రశ్నలని 'ప్రశ్నావళి', ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1 కి పంపాలి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు
విన్ని మాస్టర్

బ్యాండ్ ... పోర్టబుల్ ట్రాన్సిస్టర్ (గ్యారంటీతో) నెలకు రు. 10 వంతున ... అన్ని గ్రామములకు ... అసలు ధర రు. 165/—
VISHAL AGENCIES
P. B. 2100, (APW) Delhi-7.

1971_72 లో మీ అదృష్టము
మీ జాతకములో కూడా ఏదైనా ఒక పువ్వు పేరు చేర్చి ఒక పోస్టు కార్డుమీద తెలుపండి.

రు. 1.25 కు రాబోవు 12 నెలలలో మీకు సంబంధించిన వివరములు, వ్యాపార భవిష్యములు, పరీక్షలు, ఉద్యోగంలో మార్పు, జననం, వివాహం, సుఖసంతానములు తెలుపుతూ, దుష్ట నక్షత్రాలనుండి మిమ్ము కాపాడుకొనువార్గంలో సహా తెలుపగలము. ఒక దఫా చూచిన మీరు సంతృప్తి పొందగలరు. పోస్టేజి అదనం.
SHRI SARASWATI
JYOTISH ASHRAM,
(AP) BEAS (Amritsar)

# విధి నిర్ణయం

రాయను? ఒక్కసారి నిన్ను చూడాలని, నీ ఒడిలో తల పెట్టుకుని మనస్ఫూర్తిగా ఏడవాలని... ఏవేవో పిచ్చిగా రాస్తున్నాను. ఒక్కసారైనా నిన్ను చూడాలని ఆరాటపడుతోంది హృదయం. చచ్చిపోయేటప్పుడు యెలా చచ్చిపోయినా ఫరవాలేదు. అప్పుల కష్టాలు చూస్తూ చచ్చిపోవాలట. ఎక్కడో చదివినట్టు గుర్తు. పైవాళ్ళ న్యాయం. మా ప్రక్కింటి పిల్లడు 'అమ్మా' అంటూ నా చుట్టూ తిరుగుతాడు. నాకూ అమ్మ లేదు. పసిపిల్లడిలా మారాం చేస్తూ క్షణం వదలడు. విధి మరోసారి నాతో ఆడుకుంది. ప్రతిసారీ ఓటమి నాదే. ఇంక నాలో శక్తి లేదు. నా హృదయం బద్దలైంది. వస్తే రెండు రోజుల్లో అంటే ఉత్తరం అందిన వెంటనే బయల్దేరిరా. ఆ తర్వాత నువ్వు వచ్చినా ప్రయోజనం వుండదు. ఇదే నా ఆఖరి ఉత్తరం.

నిర్భాగ్యురాలు.

దుఃఖంతో గొంతు పూడుకుపోయింది. అదిరే గుండెలని చేతబట్టుకుని రైలెక్కింది. పరిపరి విధాల పరుగెత్తుతోంది మనస్సు. ఉత్తరం తిరిగి తిరిగి చదివింది. రామం నిన్ను చూస్తానా? ఆఖరిచూపు దక్కితే చాలు. కళ్ళ నీళ్ళు ఒత్తుకుంటూ అనుకుంది.

పదిరోజులు గడిచిపోయాయి. అమ్మ నిన్నే పలవరించింది. వైదేహి రాలేదు? నా వైదేహి కూడా నన్ను శంకించిందా అంటూ ఏడుస్తూ కన్నుమూసింది అమ్మ! నోట్లో కొంగు కుక్కుకుని ఏడుస్తూ అంది శ్యామల.

'లేదు రామం నేను అంత పాపానికి ఒడికట్టలేదు. తిరిగి తిరిగి వచ్చింది నీ ఉత్తరం. వెంటనే బయల్దేరాను. ప్రాణంలో ప్రాణంగా మెలిగాం. నీ చివరి చూపు నాకు దక్కలేదు. నిన్ను చూడలేక పోయాను. పాపిష్ఠిదాన్ని' గుండెలు బద్దలయ్యేలా ఏడుస్తోంది వైదేహి.

ఋణానుబంధం అన్నా కాకపోతే అతను యెవరో. మేమెవరో. కన్నకొడుకు ఆ బంధాన్నే తెంచుకున్నాడు. సూర్యం నిజంగా దేవుడు. మానవత్వం వున్న పిల్లడు. అమ్మ బాధని చూడలేక అమ్మని కన్నతల్లిలా ప్రేమించాడు. "మీరు బాధపడకండి నాచేతుల మీదుగా" అన్ని ఏర్పాట్లూ చేశాడు. కన్నీళ్ళతో మాట ఇచ్చాడు. ఆ పిల్లడే కొడుకు అయ్యాడు. ఖర్మ చేస్తున్నాడు. అన్నయ్య ఆదరణా ప్రేమా నాకు తెలియవు. చెల్లీ అని పిలుస్తూ నన్ను ప్రేమగా చూసే సూర్యం మాత్రం నా అన్నయ్య. అదే నాకు తెలిసింది. నవమాసాలు మోసి కన్నకొడుకు కోసం ప్రాణం ఎంతగా కొట్టుకు పోయిందో. నేను వచ్చేటప్పటికే అమ్మకి ప్రాణం పోయింది. ప్రాణంలేని కట్టెని చూశాను. కరడుకట్టిన హృదయంతో ఇన్నాళ్ళు మొండిగా ఏదో ఆశతో బ్రతికింది. బలవంతంగా ప్రాణం తీసుకోడానికి అన్ని ప్రయత్నాలు చేసింది. 'ఆఖరి సమయంలో సూర్యం అన్నయ్య తప్ప ఎవరూ లేరు. ఏ జన్మలో ఋణమో బాబూ అంటూ ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పోయింది. అందులోనే ప్రాణంపోయింది. మరింక లేవలేదు. దురదృష్టంకాక మరేమిటి' కళ్ళు తుడుచుకుంటూ అంది.

అత్తా, శ్యామ వెళ్ళిపోతానంటోంది. నేను ఎంతగా చెప్పినా వినడంలేదు. ఇదే స్వంత అన్నగారి మాటలని ఇలా త్రోసి పుచ్చేనా! మీరేనా కాస్త గట్టిగా చెప్పండి. హాస్టల్‌కి వెళ్ళాల్సినంత ఇది ఏం వచ్చింది. నిష్ఠూరంగా అన్నాడు సూర్యం.

అందంగా వున్న ఆ పిల్లడిని చూస్తుంటే రవి గుర్తొచ్చిన వైదేహి క్షణం ఆలోచించింది. బంగారంలాంటి సంబంధం వదులుకోకూడదు. మనస్సు హెచ్చరించింది. అప్రయత్నంగానే చిరునవ్వుతో పెదాలు విచ్చుకున్నాయి.

చూడు సూర్యం ఆ మూడుముళ్ళూ పడేవరకు శ్యామని జాగ్రత్తగా చూడు. ఆ తర్వాత నా కోడలిని మా ఇంటికి తీసుకువెళ్ళి అదుపులో పెట్టుకుంటాను. నేను మాత్రం మా రాము కూతురిని పైగా పోనిస్తానా.

అత్తా మీరెంత మంచివారు నిజంగా మీ స్నేహం ఎంత గొప్పది. మా శ్యామ అదృష్టవంతురాలు. సంతోషంతో నాకు మాటలు రావడంలేదు. మీలాంటి అత్త నాకూ దొరికితే... కళ్ళనిండా నీళ్ళతో అన్నాడు.

'దొంగ. మా వైదేహి అత్తకి కూతురంటే విషయం తెలియక అంటున్నారు. అంతా నాటకం. ధామ్యకోటా వున్నలే పెళ్లి కూతురు యెలా వుంటుందో వర్ణించి చెప్ప అత్తా' నవ్వుతూ అన్నాడు.

పిల్ల యెలా వున్నా పెళ్లిచేసుకుంటాను వరేనా వెః మెలి పెడుతూ అన్నాడు.

ఆ తర్వాత సంప్రదింపులు అన్నీ అయ్యాయి. రెండు పెళ్ళిళ్లూ ఒక్కసారి చెయ్యాలని వైదేహి తాపత్రయం. రెండూ ఒక్కసారి ముహూర్తాలు కుదరలేదు. సూర్యం కవిల వివాహం జరిగిపోయింది. మళ్ళీ నెల లోనే రెండో ముహూర్తం. ఇన్నాళ్ళ తన బాధ్యత ఈనాటితో తీరిపోయింది. రామం బ్రతికివుంటే — తడిసిన కళ్లని తుడుచుకుంటూ మరోసారి అనుకుంది

అమ్మా! అమ్మా అలా నిలబడిపోయావే? ఏందుకమ్మా ఈ శుభ సమయంలో ఆ కన్నీరు మమ్మల్ని ఆశీర్వదించకుండా. తల్లిని కుదుపుతూ ఖంగారుగా అన్నాడు.


ఉలిక్కిపడింది. ఆలోచనలగతం చెదిరిపోయింది. లేదు లేదు బాబూ. రామం నా ప్రాణస్నేహితురాలు గుర్తుకి వచ్చింది. మరేం లేదు. నమస్కరించండి.

వంగి కాళ్ళకి నమస్కరిస్తున్న కొడుకునీ కోడల్నీ ఆశీర్వదిస్తూ ఏదో అస్పష్టంగా గొణిగింది.

శ్యామల కళ్ళనిండ నీళ్ళు పేరుకున్నాయి. నిర్భాగ్యురాలు తల్లిని తలచుకుంటే హృదయం ముక్కలైంది. కట్టుకున్న భర్త, కన్న కొడుకు, చిన్ననాటి తలితండ్రులు వీనరి ప్రేమా లభ్యం కాలేదు. కనీసం ప్రాణస్నేహితురాలు, కన్న కూతురు వీనరూ దగ్గిర లేకపోవడం చిత్రం. ఏకాకిగా మిగిలి ఒంటరిగా జీవించి తనవారు అనేవాళ్ళు లేకుండా దిక్కులేని చావు చచ్చిపోయింది. ఏంత దురదృష్టం? తలుచుకున్నకొలదీ దుఃఖం కట్టలు తెగుతోంది. గొంతులో బాధ వుండలు చుట్టుకుపోతోంది.

'విధివ్రాతని ఎవరూ తప్పించలేరమ్మా. ఎవరి కర్మకి ఎవరు బాధ్యులు. విధి నిర్ణయం అలా వుంది మానవ మాత్రులం మనం ఏం చెయ్యగలం లోపలికి పద.' శ్యామలకళ్ళు తుడుస్తూ అంది.

బరువుగా అడుగులు లోపలికి దారి తీసింది. ●



అయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్లలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి. అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను—నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లు నొప్పులు · జలుబు · కీళ్ల నొప్పులు · గొంతునొప్పి · పంటినొప్పులకి వాడండి.

**మోతాదు:** పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహానుసరించి వేసికొనవలెను.



**నెమ్మదిగా నివారించును**
బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.

**శీఘ్రముగా నివారించును**
బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధా మూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



**నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.**

A.G.49 (3) TL

నికోలస్